# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.08-12-2018.**

# 'మహిళా మిత్ర' సమన్వయ సమావేశం

***ఉన్నతాశయంతో 'మహిళా మిత్ర' ను ముందుకు తీసుకెళతాం***
***విజయవాడలో త్వరలో మహిళా శక్తి బృందాలు ప్రారంభం***
***సమస్యలపై మహిళలు స్థైర్యంగా పోలీస్‌స్టేషన్లను ఆశ్రయించవచ్చు***

***-పోలీస్ కమీషనర్-***

నవ్యాంధ్రలో కీలకమైన నగరమైన విజయవాడలో మహిళలకు భద్రత కల్పించి, వారిలో భద్రతా భావాన్ని పెంపొందించేంకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఈ మధ్య కాలంలో పలు ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ముందుకు వెళ్ళడం జరుగుతోంది. ముఖ్యంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల భద్రత, రక్షణ, సామాజిక సమస్యలు, హక్కుల పరిరక్షణ, సహాయ సమాచారం తదితర పలు అంశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి దీని కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ది.08.12.2018న గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధి నందు ఆలపాటి రామారావు పంక్షన్ హాల్‌లో "మహిళా మిత్ర" సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సమాజంలో మహిళా సమస్యలు, వాటి పరిష్కారం ఇందులో 'మహిళా మిత్ర' పాత్ర మరియు మహిళా మిత్ర ఉద్దేశ్యం పనితీరు గురించి చర్చించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు మాట్లాడుతూ.... విజయవాడ నగర పోలీస్ శాఖ ప్రాధాన్యతా క్రమాన్ని బట్టి ముందుకు వెళ్ళడం జరుగుతుందని అందులో మహిళా సంబంధిత సమస్యలు, పరిష్కారం తదితర అంశాలు ఉన్నాయన్నారు. త్వరలో ప్రతినెలా పోలీస్ కమీషనరేట్ స్థాయిలో 'మహిళా మిత్ర' సమావేశాలు నిర్వహించి ప్రగతిని సమీక్షించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంతో పోల్చితే మారుతున్న సామాజిక పరిస్థితుల నేపథ్యంలో మహిళల్లో చైతన్యం పెరిగి వివిధ సమస్యలపై స్పందించడంతో పాటు స్థైర్యంగా పోలీస్‌స్టేషన్‌లను ఆశ్రయించడం జరుగుతుందని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు అభినందించారు. మహిళా రిజర్వేషన్ అంశాల గురించి ఆయన ప్రస్తావిస్తూ నగరంలో మహిళలకు పూర్తిస్థాయి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. విజయవాడ నగరంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నప్పటికీ మహిళా సంబంధిత కేసులు స్వల్పస్థాయిలో పెరగడం కొంత ఆందోళనకరమన్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలో వినూత్నంగా ప్రారంభించిన 'చేరువ' వాహనం ద్వారా వివిధ రకాల నేరాలపట్ల ప్రజలకు అవగాహన కలిగించి చైతన్యపరిచే ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ క్రమంలో విజయవాడ నగరంలో మహిళలకు సంపూర్ణ సహయ సహకారాలు అందించేందుకు మరియు మహిళలకు మరిన్ని మెరుగైన సేవలు అందించి అండగా నిలవాలనే లక్ష్యంతో త్వరలో 'మహిళా శక్తి' బృందాలను పైలట్ ప్రాజెక్టుగా నగర రోడ్లపైకి తీసుకురావడం జరుగుతుందని, ఇప్పటికే వీరికి కార్‌డ్రైవింగ్, ఈవ్‌టీజింగ్‌ను కట్టడి చేయడం, స్వీయరక్షణ (సెల్ఫ్‌డిఫెన్స్), ఏదైనా సమస్య ఉత్పన్నమైతే చురుగ్గా వ్యవహరించడం వంటి పలు అంశాల గురించి శిక్షణను అందించడం జరుగుతోందన్నారు. 'మహిళా మిత్ర'కు పోలీస్ శాఖాపరంగా సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని, ఎంతో ఉన్నతాశయాలతో ప్రారంభించిన ఈ 'మహిళామిత్ర'ను అదే స్ఫూర్తితో ముందుకు కొనసాగిస్తామన్నారు.

కార్యక్రమంలో విజయవాడ నగర క్రైమ్ డిసిపి శ్రీమితి బి.రాజకుమారి ఐపిఎస్, వాసవ్య మహిళామండలి శ్రీమతి డా॥కీర్తి, మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ రమణమూర్తి మరియు మహిళా మిత్ర కోఆర్టినేటర్లు, సభ్యులు, కళాశాలల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

--- xx ---